సాక్షి

} Ł ˚˘ ‹ h Œ

ఆదివారం । 31 । మార్చి । 2024

థ్యాంక్యూ సార్‌..
మా కలలను నిజం చేశారు.

విద్యాదీవెన, వసతి దీవెన
పథకాలు పొందిన
విద్యార్థుల కృతజ్ఞత



అభివాదం చేస్తున్న సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి



శనివారం రాత్రి అనంతపురం తపోవనం సర్కిల్‌లో
సీఎం వైఎస్‌ జగన్‌ బస్సుయాత్రకు పోటెత్తిన జనం

జైత్రయాత్రలో జన తరంగం

42 డిగ్రీల ప్రచండ భానుడి ఉగ్రరూపం.. అభిమానం ముందు మంచుముద్దలా కరిగిపోయింది. అక్కచెల్లెమ్మల ఆశీర్వాదం..అవ్వాతాతల దీవెనలు, అన్నదమ్ముల ఆదరణ మధ్య సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సుయాత్ర నాలుగో రోజు శనివారం జిల్లాలో కొనసాగింది. చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి అడుగులో అడుగువేస్తూ కదిలివచ్చారు. అనంత మనవడికి అపూర్వ స్వాగతం పలికారు. విద్యార్థులు, యువకులు, మహిళలు, శ్రమజీవులు... ఇలా ఒకరేమిటి అన్ని వర్గాలు ఏకమై...అభిమాన నేతకు హారతులు పట్టారు. ప్రతి గొంతుకా జగన్నినాదం చేయగా అనంత ప్రతి ధ్వనించింది. యువకులు జగన్‌ పాటలకు చిందులేస్తూ సందడి చేశారు. వైఎస్సార్‌ సీపీ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, వచ్చిన మార్పులను గుర్తు చేస్తూ జగన్‌ ముందుకు సాగారు. శనివారం సాయంత్రం బసినేపల్లిలో జిల్లాలోకి ప్రవేశించిన 'మేమంతా సిద్ధం' బస్సుయాత్ర గుత్తి, పామిడి, కల్లూరు, అనంతపురం, రాప్తాడు, ఎస్కేయూ మీదుగా సంజీవపురం వరకూ సాగింది.



వెల్‌కం సార్‌: బసినేపల్లిలో గుమ్మడికాయతో హారతి పట్టి జిల్లాలోకి స్వాగతం



గుత్తి కిటకిట: రోడ్‌లో పాల్గొన్న అశేష జన వాహిని



మిద్దెలెక్కిన అభిమానం: జగన్‌ను చూసేందుకు గుత్తిలో మిద్దెలెక్కిన జనం



అభిమాన సంద్రం: మిడుతూరులో అభిమాన తరంగం



కల్లూరులో జనవాహిని మధ్య జగన్‌ రోడ్‌ షో



జగన్నినాదం: రాప్తాడు సర్కిల్‌లో 'జై జగన్‌' అంటూ నినదిస్తున్న అభిమానులు

- సీఎం జగన్‌కు అడుగడుగునా జనం నీరాజనం
- జనంతో కిక్కిరిసిన అనంత రహదారులు
- గుత్తి నుంచి రాప్తాడు వరకూ ఉప్పొంగిన ఉత్సాహం
- జాతీయ రహదారిలో పల్లెపల్లెనా పూలు చల్లి జేజేలు
- అనంతపురం జిల్లాలో 'మేమంతా సిద్ధం' బస్సుయాత్రకు బ్రహ్మరథం
- రాత్రి బత్తలపల్లి మండలం సంజీవపురం వద్ద బస చేసిన జగన్‌

సాక్షి ప్రతినిధి, అనంతపురం: ఎన్నికల వేళ జైత్రయాత్ర చేపట్టిన జననేత జగన్‌మోహన్‌రెడ్డికి అనంత ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది. పూలజల్లు కురిపిస్తూ అభిమానం చూపింది. శనివారం 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌ అనంతపురం జిల్లాలో అడుగు పెట్టారు. గుంతకల్లు నియోజకవర్గం గుత్తికి సమీపంలోని బసినేపల్లి నుంచి చేపట్టిన రోడ్‌ షో తాడిపత్రి, శింగనమల, అనంతపురం, రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లో సాగింది.

బసినేపల్లిలో ఘన స్వాగతం

షెడ్యూల్‌ ప్రకారం ఉదయమే గుత్తికి చేరుకోవాల్సిన ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌ రోడ్‌షో... ప్రజాభిమానం గ్రామగ్రామానా అడ్డుకోవడంతో శనివారం ఆలస్యంగా నడిచింది. దీంతో మధ్యాహ్నం 3 గంటలకు గుత్తి సమీపంలోని బసినేపల్లికి చేరుకుంది. బసినేపల్లి గ్రామ శివారులో గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, అనంతపురం పార్లమెంట్‌ అభ్యర్థి శంకరనారాయణ, ఎంపీలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యేలు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, శ్రీదేవి, జెడ్పీ చైర్‌ పర్సన్‌ బోయ గిరిజమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ఉర్దూ అకాడమీ చైర్మన్‌ నదీం అహ్మద్, ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్‌ లిఖితతో పాటుగా పార్టీ నాయకులు స్వాగతం పలికారు. ఉదయమే బసినేపల్లికి చేరుకున్న అభిమానులు జగన్‌మోహన్‌రెడ్డి వచ్చే వరకూ మండుటెండలోనే ఎదురుచూశారు. అభిమాన నేతను చూసి ఆనందంతో కేరింతలు కొట్టారు. బసినేపల్లి నుంచి దారి పొడవునా మహిళలు రోడ్డుకు ఇరువైపులా నిల్చొని పూల వర్షం కురిపించారు. అక్కడినుంచి గుత్తిలోకి చేరేసరికి సాయంత్రం నాలుగు దాటింది.

అభిమాన తరంగంతో పోటెత్తిన గుత్తి

గుత్తిలోని రహదారులన్నీ జనంతో కిక్కిరిసి పోయాయి. అభిమాన నేతకు మహిళలు అడుగడుగునా గుమ్మడి కాయలతో హారతులు ఇచ్చారు. దారి పొడవునా పూలు చల్లి తమ అభిమానాన్ని చాటుకున్నారు. బస్సుయాత్ర ముందు నృత్యాలు చేస్తూ ఉత్సాహంతో ముందుకు సాగారు. గుత్తి ప్రభుత్వాసుపత్రి వద్ద నుంచి బస్సుపైకి ఎక్కిన సీఎం వైఎస్‌ జగన్‌ అభివాదం చేస్తూ చక్కటి చిరునవ్వుతో అందరినీ పలకరించారు. ఎన్టీఆర్‌ సర్కిల్, గాంధీ సర్కిల్‌ వద్ద భారీగా చేరుకున్న అభిమానులు బస్సు ముందుకు కదలకుండా అడ్డుపడ్డారు. మిద్దెలు, కాంప్లెక్స్‌లు పైకి ఎక్కి తమ అభిమాన నాయకుడు జగన్‌ను చూసి మురిసిపోయారు. ప్రతి చోట పూల వర్షం కురిపించారు. ఎక్కడ చూసినా సందడి, కోలాహలమే కనిపించింది.

భోజనం కూడా చేయకుండానే

వాస్తవానికి మధ్యాహ్నం 2 గంటలకు గుత్తి శివారులోని ఎస్‌కేడీ కళాశాల వద్ద భోజన విడిది ఏర్పాటు చేశారు. కానీ పల్లె పల్లెనా జనం భారీగా తరలిరావడంతో రోడ్‌షో ఆలస్యమైంది. దీంతో సీఎం జగన్‌ భోజనం చేయకుండానే రోడ్‌ షో కొనసాగించారు. గుత్తి శివారులో గేట్స్‌ ఇంజనీరింగ్‌ కళాశాల విద్యార్థులు తమ అభిమానాన్ని చాటుకుంటూ జగన్‌కు జేజేలు పలికారు. ఎస్కేడీ కళాశాల వద్ద జగన్‌తో సెల్ఫీలు దిగడానికి జనం ఎగబడ్డారు. బసినేపల్లి నుంచి గుత్తి ఎస్కేడీ కళాశాల మధ్య దూరం కేవలం ఏడు కిలో మీటర్లు. అయినా రోడ్‌షో రెండున్నర గంటల సమయం తీసుకుందంటే అభిమానుల తాకిడి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

మిడుతూరులో అపూర్వ ఆదరణ

గుత్తి నుంచి ప్రారంభమైన రోడ్‌షో మిడుతూరు గ్రామం చేరుకుంది. అక్కడ తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో వేలాది మంది ప్రజలు, అభిమానులు, వైఎస్సార్‌ సీపీ కార్యకర్తలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలికారు. 'జై జగన్‌' అంటూ నినదించారు.

పామిడిలో పూలవర్షం

అభిమానుల ఆదరణ మధ్య మిడుతూరు నుంచి ప్రారంభమైన సీఎం వైఎస్‌ జగన్‌ బస్సుయాత్ర గజరాంపల్లి, పాగరూరు మీదుగా రాత్రి 7.10 గంటలకు పామిడికి చేరుకుంది. పామిడి హైవేపై వైజంక్షన్‌ నుంచి హనుమాన్‌ లింకు రోడ్డు క్రాస్‌ వరకూ సీఎం రోడ్‌షో సాగింది. ఈ సందర్భంగా అభిమానులు జననేతపై పూలవర్షం కురిపించారు. తనకోసం గంటల తరబడి రోడ్డుపైనే వేచి ఉన్న కొందరు అభిమానులతో సీఎం జగన్‌ సెల్ఫీ దిగి వారిని ఆనందపరిచారు. జగన్‌ను చూడగానే మహిళలు, పిల్లలు కేరింతలు కొట్టారు. యువత, అభిమానులు పార్టీ జెండాల చేబూని కల్లూరు క్రాస్‌కు వరకూ బస్సు వెంట పరుగులు తీశారు.

కల్లూరులో కదం తొక్కిన అభిమానం

గార్లదిన్నె మండలం కల్లూరులో అభిమానులు కదం తొక్కారు. శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (విద్య) ఆలూరి సాంబశివారెడ్డి, మంత్రి ఉషశ్రీ చరణ్‌ సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలికారు. కల్లూరు జాతీయ రహదారిపై వేలాది మంది ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు బారులు తీరడంతో సీఎం జగన్‌ బస్సు పైకి ఎక్కి వారికి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. తలగాచిపల్లి, గార్లదిన్నెల్లో కూడా మహిళలు అధిక సంఖ్యలో రోడ్లపైకి రావడంతో బస్సులోంచే వైఎస్‌ జగన్‌ ప్రజలకు అభివాదం చేశారు. అక్కడి నుంచి బస్సుయాత్ర వడియంపేట, బాట్లో కొత్తపల్లి గ్రామాల మీదుగా సాగింది.

టిప్పర్‌ డ్రైవర్‌ వీరాకే మా మద్దతు

కల్లూరు, గార్లదిన్నెలలో కొందరు అభిమానులు శింగనమల నియోజకవర్గ వైఎస్సార్‌ సీపీ అభ్యర్థి టిప్పర్‌ డ్రైవర్‌ వీరాంజనేయులకే మా మద్దతు అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. 'చంద్రబాబూ నీ బండి నడిపేది డ్రైవరే... నీ రాజకీయ బండి ఆపేది కూడా డ్రైవర్లే.. ఖబడ్దార్‌' అంటూ కార్యకర్తలు భారీ సంఖ్యలో ప్లకార్డులు పట్టుకొని జగన్నినాదం చేశారు.

రాప్తాడులో అపూర్వ స్వాగతం

సీఎం జగన్‌ బస్సుయాత్ర రాప్తాడు చేరుకునే సరికి రాత్రి 10.26 గంటలైంది. అప్పటికే అక్కడ వేచి చూస్తున్న నియోజకవర్గంలోని ఆరు మండలాల వైఎస్సార్‌ సీపీ నాయకులు, ప్రజలు పూలు చల్లి సీఎం జగన్‌పై అభిమానం చూపారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ, ఎమ్మెల్యే సోదరులు తోపుదుర్తి రాజశేఖర్‌ రెడ్డి, తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డితో పాటు నియోజకవర్గ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అభిమానులు 'జై జగన్‌' అంటూ నినాదాలు చేయడంతో ఆ ప్రాంతం మార్మోగిపోయింది. అనంతరం ధర్మవరం పంగల్‌ రోడ్డు మీదుగా అనంతపురం రూరల్‌ మండలంలోని ఆకుతోటపల్లి, ఎస్కేయూ మీదుగా శ్రీసత్యసాయి జిల్లా బత్తలపల్లికి సమీపంలోని సంజీవపురం వద్దకు బస్సుయాత్ర చేరుకుంది.

సంజీవపురం వద్ద బస

శనివారం 75 కిలోమీటర్ల మేర జగన్‌ బస్సుయాత్ర కొనసాగింది. ప్రతి పల్లెలోనూ వైఎస్సార్‌ సీపీ జెండాలతో యువత ఉత్సాహంగా కనిపించారు. రాత్రి 11.45 గంటల సమయంలో బత్తలపల్లికి సమీపంలోని సంజీవపురం వద్ద బస చేశారు. బస్సు యాత్రలో ముఖ్యమంత్రి వెంట ఎమ్మెల్యేలు, ఎంపీ అభ్యర్థులు, జిల్లా అధ్యక్షులు, పలువురు నాయకులు ఉన్నారు.

అభిమానం 'అనంతం'

జగన్‌ రోడ్‌షో సందర్భంగా శనివారం రాత్రి అనంతపురం జనసాగరమైంది. రాత్రి 9.30 గంటలకు సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి బస్సుయాత్రగా తపోవనం సర్కిల్‌కు చేరుకోగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నాయకత్వంలో భారీ గజమాలతో అభిమానులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, శంకరనారాయణ, అహుడా చైర్మన్‌ మహాలక్ష్మి శ్రీనివాస్‌ తదితరులు కూడా బస్సుపైకి చేరుకుని సీఎంతో పాటు ప్రజలకు అభివాదం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మైనార్టీల తరపున సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డిని టోపీ, చాదర్‌తో సత్కరించారు. అప్పటికే అక్కడ భారీగా చేరుకున్న జనం పెద్ద ఎత్తున ఈలలు, కేకలు వేస్తూ..జై జగన్‌ అంటూ నినాదాలు చేశారు. కనుచూపు మేర పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు హైవేకి ఇరువైపులా వేచి ఉన్నారు. ఆ సర్కిల్‌లో మిద్దెలపై ఎక్కి ప్రజలు సీఎం వైఎస్‌ జగన్‌ మోహన్‌ రెడ్డిని చూసేందుకు ఎగబడ్డారు. దాదాపుగా 16 నిమిషాల పాటు సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌ రెడ్డి తపోవనం సర్కిల్‌లో ఉండి ప్రజలకు అభివాదం చేశారు. తమ అభిమాన నాయకుడిని చూసేందుకు జనం ఎగబడ్డారు. సెల్‌ఫోన్‌లో సీఎం ఫొటోను బంధించి ఆనంద పడ్డారు.



అభివందనం: తనను చూసి జై కొడుతున్న అభిమానులకు అభివాదం చేస్తున్న సీఎం వైఎస్‌ జగన్‌



నీరాక కోసం: వడియంపేటలో జాతీయ రహదారిపై జగనన్న కోసం వేచి చూస్తున్న అభిమానులు

పల్లెలన్నీ జాతీయ రహదారిపైనే

కాశేపల్లి టోల్‌ గేట్‌నుంచి మొదలుపెడితే రాప్తాడు వరకూ పల్లెలన్నీ జాతీయ రహదారి పైకి తరలివచ్చాయి. మిడ్తూరు, గజరాంపల్లి, పాగరూరు, కల్లూరు, పామిడి ఇలా ఒకటేమిటి ప్రతి గ్రామంలోనూ వేలాదిమంది అభిమానులు రోడ్డుపైనే గంటల తరబడి తమ అభిమాన నేతకోసం వేచిచూశారు. జగన్‌ను చూసి సంబరపడ్డారు. కల్లూరు, అనంతపురం తపోవనం వద్ద క్రేన్‌ల సాయంతో గజమాలలతో జిల్లా మనవడికి పుష్పాభిషేకం చేశారు.



1,2,3,4,5.. ర్యాంకులతో పాటు 600 పైగా సీట్లు సాధించిన సంస్థ
POLYCET APRJC
RDT-CET BRIDGE COURSE
తేజ రఘువీర టవర్స్, అనంతపురము 9948567527, 9490859421 హాస్టల్ కలదు

పాలిటెక్నిక్-APRJC, MJP, RDT
EAMCET, JEE, NEET
Acquired Seats : 400 | Classes Starts : 30-3-24
శ్రీశారద
9866117303, 9908829351

POLYCET APRJC
RDT-CET IIIT
INTENSIVE COACHING FROM 01-04-2024 HOSTEL FACILITY
RAMAN 12/160, 1st Cross, Sai Nagar, ATP 9030292106, 6301824064

POLYCET / APRJC / RDT
EAMCET / BRIDEGE COURSE
శేఖర్ కోచింగ్ సెంటర్
C/o. PRK జూనియర్ కాలేజ్ 3వ రోడ్డు, Opp. G.R. ఫంక్షన్ హాల్, ATP హాస్టల్ కలదు
9440045441|9441551930

క్లుప్తంగా

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు



మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

ధర్మవరం అర్బన్: వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయ సమావేశ భవనంలో శనివారం అధికారులతో తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో తాగునీటి సమస్య ఉత్పన్నమయ్యే గ్రామాలను ముందుగా గుర్తించాలన్నారు. ఆయా గ్రామాల్లో తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనుల్లో కూలీలకు ఇబ్బంది కలగకుండా పని ప్రదేశాలలో అన్ని సౌకర్యాలూ కల్పించాలని తెలిపారు. ఏప్రిల్ ఒకటి నుంచి రోజువారి కూలి రూ.300 పెరిగిన విషయాన్ని ప్రతి కూలీలకు తెలియజేయాలన్నారు. ఎన్నికల్లో ప్రతి అధికారి సమన్వయంతో బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటశివ రామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి వెంకటనారాయణ, డ్వామా పీడీ విజయప్రసాద్, తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

బందోబస్తుపై సమీక్ష



విడిది కేంద్రం వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్పీ

బత్తలపల్లి: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'మేమంతా సిద్ధం' పేరుతో నిర్వహిస్తున్న బస్సుయాత్ర శనివారం జిల్లాలోకి ప్రవేశించింది. బత్తలపల్లి మండలంలో సీఎం రెండు రోజులు బస చేయనున్నారు. ఈ నేపథ్యంలో సంజీవపురం సమీపంలో సీఎం విడిది కేంద్రం వద్ద ఏర్పాట్లను ఎస్పీ మాధవరెడ్డి పరిశీలించి అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు చేరుకుని అడిషనల్ ఎస్పీ విష్ణుప్రసాద్, డీఎస్పీ శ్రీనివాసులు, ధర్మవరం రూరల్ సీఐ ఆరోహణరావు, ఎస్ఐ శ్రీనివాసులుతో కలిసి బందోబస్తు, భద్రత ఏర్పాట్లపై సమీక్షించారు.

ఏర్పాట్ల పరిశీలన

సంజీవపురం సమీపంలో సీఎం విడిది కేంద్రం వద్ద ఏర్పాట్లను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, సీఎం ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ తలశిల రఘురాం, ఆలూరు సాంబశివారెడ్డి తదితరులు పరిశీలించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, బండి వీరనారప్ప, బ్యాల్ల పెదయ్య తదితరులు పాల్గొన్నారు.

నమో నారసింహా..



తేరును లాగుతున్న అశేష భక్తజనం (ఇన్‌సెట్) నరసింహస్వామి ఉత్సవమూర్తి

- వైభవంగా నృసింహుని బ్రహ్మ రథోత్సవం
- కదిరికి పోటెత్తిన భక్తజనం
- ఈసారి త్వరగా యథాస్థానం చేరుకున్న తేరు



రథంపై భక్తులకు దర్శనమిస్తున్న ఖాద్రీ లక్ష్మీనారసింహుడు



చల్లగా చూడు స్వామీ అంటూ వేడుకుంటున్న భక్తులు

కదిరి: శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనారసింహుని బ్రహ్మ రథోత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది.' నమో నారసింహా..' నామస్మరణతో కదిరి తిరువీధులు మార్మోగాయి. బ్రహ్మ రథం ప్రారంభించేందుకు ఉదయం 7.20 నుంచి 8.10 గంటల మధ్య శుభ సమయంగా ఆలయ ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు నిర్ణయించారు. అయితే రథం సరిగ్గా ఉదయం 8.12 గంటలకు ముందుకు కదిలింది. మధ్యాహ్నం 12.54 గంటలకు బ్రహ్మ రథం యథాస్థానం చేరుకుంది. అక్కడక్కడా రథం పలు ఇళ్లతో పాటు విద్యుత్ స్తంభాలను తాకుతూ వచ్చింది. ఎంజీ రోడ్ సర్కిల్‌తో పాటు హిందూపూర్ సర్కిల్‌లో మాత్రమే రథం కొద్దిసమయం ఆగింది. మొత్తం మీద ఈసారి తేరు త్వరగానే యథాస్థానం చేరుకుంది.

రథోత్సవంలో ప్రముఖులు..

ఉదయాన్నే ఆలయ అర్చక బృందం తేరు ముందు బలిహరణం, ఆస్థాన పూజలు నిర్వహించింది. ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి, వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్.మక్బూల్ అహ్మద్, సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డి ఇంకా పలువురు నాయకులు రథోత్సవంలో పాల్గొన్నారు. ఈఓ శ్రీనివాసరెడ్డి రథం వద్ద జరిగిన బలిహరణం పూజల్లో పాల్గొని రథం యథాస్థానం చేరుకునే వరకూ ఉన్నారు. తిరువీధుల ఆక్రమణల కారణంగా బ్రహ్మరథం లాగేందుకు భక్తులు కొంత ఇబ్బంది పడ్డారు. ఎండలు మండిపోతున్నా భక్తులు ఏమాత్రం లెక్కచేయకుండా తమ ఇలవేల్పును దర్శించుకొని రథంపైకి దవణం, మిరియాలు చల్లేందుకు తిరువీధుల్లోని మిద్దెలపై వేచి ఉన్నారు. అలా రథంపైకి దవణం, మిరియాలు చల్లితే పాప విముక్తి కలుగుతుందని భక్తుల నమ్మకం. మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి ఎప్పటిలాగానే రథంపై నిల్చొని రథ కదలికలను మైకు ద్వారా తెలియ జేస్తూ ఆద్యంతం 'శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి గోవిందా..గోవింద, ప్రహ్లాద వరద గోవిందా..గోవిందా, జయ జయ సింహా..జయ నరసింహా' అంటూ భక్తులతో గోవింద నామాన్ని పలికించారు.

- ముందురోజు అంటే శుక్రవారం రాత్రి ఖాద్రీ లక్ష్మీ నారసింహుడు ఐరావతంపై తిరు వీధుల గుండా భక్తులకు దర్శనమిచ్చి తిరిగి ఆలయం చేరుకొని, తెల్లవారు జామున శుభ ఘడియల్లో రథారోహణం గావించారు.
- ఆనవాయితీగా వస్తున్న మూర్తిపల్లి, బేరిపల్లి, కుటాగుళ్ల, నాగిరెడ్డిపల్లి, గంగిరెడ్డిపల్లి గ్రామస్తులు రథానికి సంద్ర మొద్దులు, తెడ్లు వేస్తూ రథ గమనాన్ని నియంత్రిస్తుంటే పెద్ద సంఖ్యలో భక్తులు బ్రహ్మ రథాన్ని లాగారు. రథం ముందు వెళ్తుంటే వెనుక భాగాన ఫైర్ ఇంజిన్‌తో పాటు ప్రథమ చికిత్సకు సంబంధించిన అంబులెన్స్ వాహనాలు వెళ్లాయి. కదిరి డీఎస్పీ శ్రీలత నేతృత్వంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

నేడు అలుకోత్సవం..

కదిరి: బ్రహ్మోత్సవాల్లో ఆదివారం రాత్రి ఖాద్రీ లక్ష్మీ నారసింహుడు భక్తులకు అశ్వవాహనంపై తిరువీధుల్లో దర్శనమిస్తారు. అంతకు మునుపు యాగశాలలో నిత్యహోమం గావించి శ్రీవారిని విశేషంగా అలంకరించి రాత్రి 7 గంటల సమయంలో ఆలయం పక్కనే ఉన్న అలుకోత్సవ మంటపం వద్దకు తీసుకొస్తారు. అక్కడ అలుకోత్సవ విశిష్టతను ఆలయ అర్చకులు భక్తులకు వివరిస్తారు.

కణేకల్లుక్రాస్‌లో దోపిడీ దొంగల బీభత్సం



బీరువాలోని వస్తువులన్నీ పడేసిన దృశ్యం

కణేకల్లు: దోపిడీ దొంగలు బీభత్సం సృష్టించారు. ఊరి బయట ఉన్న ఇంటిని లక్ష్యంగా చేసుకుని పథకం ప్రకారం దోపిడీ చేశారు. నాటుతుపాకులు, కత్తులతో బెదిరించి ఇంట్లోని బంగారు ఆభరణాలు, నగదుతో ఉడాయించారు. వివరాలిలా ఉన్నాయి. కణేకల్లు క్రాస్‌లో ఊరిబయట తిప్పారెడ్డి ఇల్లు ఉంది. ఈ ఇంటికి చుట్టు పక్కల ఏ ఇళ్లూ లేవు. ఇదే అదనుగా భావించిన దుండగులు ముందుగా రెక్కీ నిర్వహించారు. శనివారం రాత్రి ఎనిమిది గంటల సమయంలో తిప్పారెడ్డి తల్లి శంకరమ్మ, భార్య శారద ఇంట్లో టీవీ చూస్తున్నారు. తిప్పారెడ్డి తన స్నేహితుడు పురుషోత్తంరెడ్డితో కలిసి ఇంటి వసారాలో కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. ఒక్కసారిగా మూడు బైక్‌లు రయ్‌మంటూ వచ్చాయి. అందులో మాస్కులు ధరించిన ఆరుగురు వ్యక్తులు నాటు తుపాకులు, కత్తులతో బెదిరించి ఇంట్లోకి ప్రవేశించారు. మీ ఒంటిపై ఉన్న ఆభరణాలివ్వాలంటూ డిమాండ్ చేశారు. మీరెవరని పురుషోత్తం రెడ్డి, స్నేహితుడు ఆరా తీయగా.. చెప్పింది చేయకపోతే చస్తారంటూ మారణాయుధాలతో బెదిరించారు. భయంతో వణికిపోయిన శారద తన మెడలో ఉన్న బంగారు చైన్, కమ్మలు ఇవ్వగా.. అత్త శంకరమ్మ మెడలో ఉన్న చైన్ తీసిచ్చింది. పురుషోత్తంరెడ్డి తన చేతిలో ఉన్న గోల్డ్ రింగ్‌తోపాటు రూ.20వేల నగదును ఇచ్చేశాడు. అనంతరం వారందరినీ దుండగులు బెడ్ రూమ్‌లో వేసి గడియపెట్టారు. ఇంట్లో ఉన్న బీరువాలో వెదకగా రూ.20వేల నగదు దొరికింది. తర్వాత కబోర్డులు, రహస్య ప్రదేశాలు వెదికి, దుస్తులు, సామాన్లు చెల్లాచెదురుగా పడేశారు. దుండగులు అక్కడి నుంచి వెళ్లే సమయంలో ఎక్కడ తమను వెంబడిస్తారోనని ఇంటి ఆవరణలో నిలిపిన తిప్పారెడ్డి బైక్ హెడ్‌లైట్లు ధ్వంసం చేశారు. లోపల గదిలో ఉండిపోయిన తిప్పారెడ్డి కుటుంబ సభ్యులు గట్టిగా కేకలు వేస్తూనే ఉన్నారు. చాలాసేపటికి పొలానికి వెళ్తున్న ఓ రైతు సంఘటన స్థలానికి వచ్చి తలుపు గడియ తీశారు. బాధితులు బయటకు వచ్చి పోలీసులకు సమాచారమందించారు. రూ.40 వేల నగదు, పది తులాల దాకా బంగారు ఆభరణాలు అపహరించుకుపోయారని తెలిపారు. దుండగుల్లో ఇద్దరు తెలుగు, మరో నలుగురు హిందీ భాషలో మాట్లాడినట్లు చెప్పారు.



జన నీరాజనం నడుమ సాగుతున్న సీఎం వైఎస్ జగన్ బస్సుయాత్ర



అదిగో జగనన్న..

అడుగడుగునా నీరాజనం

పల్లె పులకించింది. సంక్షేమ సారథికి నీరాజనాలు పలికింది. విజయోస్తు అంటూ మనసారా ఆశీర్వదించింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన బస్సు యాత్ర శనివారం జిల్లాకు చేరుకుంది. గుత్తి మొదలు రాప్తాడు వరకూ అడుగడుగునా సీఎం వైఎస్ జగన్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూల వర్షం కురిపించారు. జై జగన్ నినాదాలతో హోరెత్తించారు. జననేతను చూసిన చిన్నాపెద్ద మురిసిపోయారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, అనంతపురం



సీఎం జగన్‌కు హారతి ఇస్తున్న మహిళ



గుత్తిలో ప్రజలకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి



సంక్షేమ సారథిపై పూల వర్షం కురిపిస్తున్న జనం



రాప్తాడులో ప్రజలకు అభివాదం



నీ బంగారు భవిష్యత్తు.. నా బాధ్యత



నీవే మా భరోసా..

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

FREE COACHING

■ అనంతపురములో AP-పాలిసెట్ / APRJC / MJP ప్రవేశ పరీక్షల కొరకు ఫ్రీగా కోచింగ్ ఇవ్వబడును. సంప్ర : 7995222428, 9392297358. [A-784601]

పాలీసెట్ కోచింగ్

■ ధర్మవరం మరియు అనంతపురం లో AP పాలీసెట్ ప్రవేశ పరీక్ష కొరకు ఫ్రీ గా కోచింగ్ ఇవ్వబడును. Contact: G. మురళి, 9030661651. [A-1798]

EDUCATION

■ SINGLE SITTING : 10th, 12th, B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., M.B.A, BBA, BCA, B.Tech., D.Ed., B.Ed., Agriculture, Pharmacy, Nursing, (For Drop outs / Back Logs) from recognised Universities. Exams in April/May. Cont: ✆ : 73383 76874 [R-418]

REAL ESTATE

COMMERCIAL LAND SALE

■ ATP, బైపాస్, సాక్షి ఆఫీస్ బ్యాక్‌సైడ్ రోడ్డు, Land కన్వర్షన్ అయిన 2.70 ఎకరాలు అపార్ట్‌మెంట్ కొరకు అనువైనది. అమ్మబడును. సంప్ర : 9490064544 [A-784592]

PLOTS FOR SALE

■ రాప్తాడు, బెంగళూరు హైవే AHUDA ఆమోదిత లేఅవుట్ మహతి గ్రూప్ PLEASANT VALLEY లో ఓపెన్ ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర : 9121510333, 9392183377, 9281024684. [A-1796]

■ అనంతపురము, ఆలమూరు AHUDA ఆమోదిత లేఅవుట్ మహతి గ్రూప్ GMR కాలనీలో కొత్త విల్లా ఖాళీ ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్రదించండి : 9121510333, 9392183377, 9281024684. [A-1795]

■ A.P. స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ హంపాపురం ప్రక్కన NH44 వద్ద AHUDA ఆమోదిత లేఅవుట్ మహతిగ్రూప్ హైవే కౌంటీలో కొత్త ఖాళీ ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర : 9121510333, 9392183377, 9281024684. [A-1794]

TOLET

■ ATP, సూర్యనగర్ మలబార్ గోల్డ్‌షాప్ ఎదురుగా, ఉష కంపెనీ సందులో ముంతాజ్‌మంజిల్ మొదటి అంతస్థులో 1 BHK ఇల్లు, నీరు, లిఫ్ట్ వసతితో అద్దెకు కలదు. వెంటనే సంప్ర: 9849397509. [A-784603]

SHOP ROOMS FOR RENT

■ ATP టౌన్, సాయినగర్, 6వ క్రాస్ మసీద్ సర్కిల్‌లో కమర్షియల్ షాప్స్ - టైలరింగ్ / ఆఫీస్ / పార్లర్‌లకు & నడిమివంక దగ్గర, X-రోడ్స్ సర్కిల్‌లో 4 షాప్ రూమ్స్ వ్యాపారములకు / ఆఫీస్‌లకు బాడుగకు కలవు. 9440287215. [A-784598]

OPEN PLOTS FOR SALE

■ రాప్తాడు బెంగళూరు హైవే, నియర్ : MIG లేఔట్ 80 ఫీట్ రోడ్‌కి ఆనుకుని, శ్రీ లక్ష్మి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్‌లో ఓపెన్ ప్లాట్లు అమ్మకానికి కలవు. లోన్ సౌకర్యం + స్పాట్ రిజిస్ట్రేషన్ కలదు. సంప్ర : 8074924603 [A-1790]

FARM PLOTS FOR SALE

■ శ్రీగంధం FARM PLOTS భూమి పై పెట్టుబడి భవిష్యత్‌కి భరోసా నిధి.. కేవలం 10 లక్షలకే Gooty Town దగ్గర FARM PLOT సొంతం చేసుకోండి. నెల నెలా ₹ 10,000/- రెంటు పొందండి. 15 ఏళ్లలో శ్రీగంధం చెట్ల ద్వారా 2 కోట్ల రాబడి పొందండి. సంప్ర : 8328665614. [A-1903]

ప్లాట్లు అమ్మబడును

■ అనంతపురము టౌన్ మారుతీనగర్, గణేష్ హోటల్ వెనుక, నవయుగ ఎస్టేట్స్ వారు కొత్తగా ప్రారంభించిన సమృద్ధి అపార్ట్‌మెంట్ నందు డూప్లెక్స్ మరియు కొన్ని ప్లాట్లు మాత్రమే అమ్మకమునకు కలవు. కావలసినవారు సంప్రదించండి. సెల్ : 9440266241. [A-6269]

SERVICES

■ స్మాల్ ఇన్వెస్ట్‌మెంట్‌తో మీ ఇంటివద్దే ఫిక్స్ /డబుల్ ప్రాఫిట్ సంపాదించండి. నిరుద్యోగులకు, మార్కెటింగ్ లీడర్స్, మహిళలకు చక్కటి ఉపాధి అవకాశం. ఫోన్: 7013544075, 7416087357 [H-801500]

WANTED

■ WALK IN INTERVIEW : Tele Callers, Interview on 01-04-2024. Job Location : Anantapur. Cell : 9885935270. [A-784602]

■ వంటమాస్టర్లు (వెజ్/నాన్‌వెజ్/టిఫిన్స్ చేయువారు) అర్జెంటుగా కావలెను. ఆకర్షణీయమైన జీతం. # హోటల్ @ న్యూ టౌన్ కూరగాయల మార్కెట్ దగ్గర, అనంతపురము. సెల్ : 9000223306. [A-1901]

■ అనంతపురంలోని పోలీస్ కాంప్లెక్స్‌లో గల సత్యసాయి మ్యాచింగ్ సెంటర్ నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను. అనుభవం గల వారికి జీతం: 8000, ఆ పైన ఇవ్వబడును. ఫోన్: 8886599945. [A-1744]

■ బుక్ షాపునందు పనిచేయుటకు వర్కర్స్ (Boys / Girls) కావలెను.10th/Inter చదివి స్థానికులైన వారికి అవకాశం. సంప్ర: అనూ బుక్ సెంటర్, అనంతపురం, ✆ 73869 32819. [C-718458]

■ Require ITI Electricians freshers & Exp. for Solar, Plant, Kurnool. Salary: 12,000/- to 15,000/- Accomodation free. Lava Kumar - 9966210410, 9182063443. [L-822489]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర:: 9391912949, 040-40123376. [H-799726]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను పేషెంట్స్‌ను చూసుకొనుటకువర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9160900024/ 9640400073 [HA-1420]

■ ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగావకాశాలు చూపించబడును. Ph: 9063782378/ 7997997365 [HA-1046]

■ అనంతపురం గార్డెన్లు ఏరియాలో పని చేయుటకు (Ex.Serviceman మాత్రమే) సెక్యూరిటీ గార్డులు కావలెను. 8 hrs, 26 Days డ్యూటీ, 19,600/- Salary. ✆ : 88857 68111 [R-279]

■ ఉద్యోగాలు: YMC నూతనంగా ప్రారంభిస్తున్న బ్రాంచ్‌లలో జాబ్ చేయుటకు యువతీ, యువకులకు అవకాశం కలదు. Q: 10th, Inter, Degree (P/F), Age: 18 to 30. నో ఫీజ్. Cell: 9177342337. [WA-7504]

■ ఆఫీస్ నందు పనిచేయుటకు పురుషులు కంప్యూటర్ ఆపరేటర్ అర్జెంటుగా కావలెను. అర్హత : డిగ్రీ, 3 Yrs Exp. హిందీ మాట్లాడటం రావలెను. సెల్ : 8309988784. [A-1797]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ BELL INFRA ప్రాజెక్ట్, ATP నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన అకౌంటెంట్ & SITE ENGINEER కావలెను. హౌసింగ్ ప్రాజెక్ట్ నందు అనుభవం గల వారికి ప్రాధాన్యత. ఫోన్: 9676294227. [A-1216]

■ ప్రముఖ యూనివర్సిటీకి B.Tech అడ్మిషన్స్ చేయుటకు Lady Telecallers కావలెను. Qlf: Any Degree. Salary: 10K to 12K. Contact: 96400 60006. [N-1260211]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. మీ పేరు, అడ్రస్ కాల్ / వాట్సప్ చేయగలరు. 90596 63584, 95026 15217. [M-1185010]

■ Wanted Staff, for New Hotel (Opening Soon) @ Anantapur, Opposite to Railway Station. (1) Room Service Boys (2) Stewards (3) Captions (4) House - Keeping (5) Chefs & Assistants: (Tandoori, South Indian, North Indian) (6) Irani Chai Master (7) Office Staff: Male & Female (8) Front Office Executives (9) F & B Manager (10) Kitchen Supervisor (11) Electrician. Contact Timings: 10am to 6pm. Phone: 95535 55847. [A-1902]

■ Required Electrical Contractors - IRP Infra Tech Pvt Ltd, a Leading Telecom Infrastructure Company is looking for ELECTRICAL CONTRACTORS to Execute Earthing & Electrical Works in Ground Based Telecom Towers in Various Locations of Andhra Pradesh. Interested Contractors Apply by E-mail to electirp24@gmail.com or Contact ✆ 91604 42234, 83098 81908 [OA-468]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కనుల పండువగా భూతప్పల ఉత్సవం







బోర్ల పడుకున్న భక్తులు, భక్తులపై కాలు మోపుతూ వస్తున్న భూతప్పలు, భక్తులకు అన్నం వడ్డిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, నళిని

రొళ్ల: మండల కేంద్రం రొళ్ల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో శనివారం భూతప్పల ఉత్సవం కనుల పండువగా జరిగింది. ఉమ్మడి అనంతపురం జిల్లా నలుమూల నుంచే కాకుండా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు శుక్రవారం సాయంత్రమే వేల సంఖ్యలో ఆలయం వద్దకు చేరుకున్నారు. రోగాలు నయం కావాలని, సంతాన భాగ్యం కలగాలని, కల్యాణ గడియలు రావాలని, ఇతర సమస్యలతో ఉన్న వారు బాధల నుంచి విముక్తి ప్రసాదించాలని కోరుతూ అమ్మాయిలు, యువతలు, పురుషులు శనివారం వేకువ జామునే చన్నీటి స్నానమాచరించి భూతప్పల కాలి స్పర్శ కోసం వారు వచ్చే దారిలో బోర్ల పడుకున్నారు. తొలుత మారుతి కాలనీ సమీపంలోని ముత్తరాయస్వామి దేవాలయంలో భూతప్పలు ప్రత్యేక పూజలు చేసుకుని మేళతాళాలతో పాదాల బండ వద్ద బయల్దేరి నాట్యమాడుతూ బోర్ల పడుకున్న పాదాలు మోపుతూ ముందుకు సాగారు. భూతప్పల కాలి స్పర్శ తగిలితే పై సమస్యలు పరిష్కారమవుతాయనేది భక్తుల నమ్మకం. భూతప్పలు ప్రధాన ఆలయ ప్రాంగణం చేరుకుని ప్రదక్షిణలు చేశారు. అనంతరం లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేకంగా పూజలు చేయించుకుని సమీపాన ఉన్న ఆంజినేయస్వామి దేవాలయం వద్ద పూజలు అందుకున్నారు. తర్వాత ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణం ముందు భాగాన భక్తులు తమ మొక్కులు తీర్చుకోవడం కోసం సమర్పించిన బొరుగులు రాశి చుట్టూ ఉరాలు కొడుతుండగా భూతప్పలు నాట్యమాడారు. అనంతరం బొరుగులు భుజించారు. వారు భుజించిన అనంతరం బొరుగుల ప్రసాదాన్ని భక్తులకు పంచి పెట్టారు. దాతల సహకారంతో ఎనిమిది చోట్ల అన్నదానాలు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 4 గంటలకు లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి భూతప్పలు చేరుకుని ప్రదక్షిణలు చేశారు. తర్వాత లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపాన వెలసిన భూతప్ప దేవాలయం వద్ద పట్టం కూర్చోబెట్టారు. మడకశిర సీఐ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

ఉత్సవంలో ప్రముఖులు..

భూతప్పల ఉత్సవంలో వైఎస్సార్‌సీపీ మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, డైరెక్టర్ నేత్రావతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం హనిసేకుంటకు చెందిన దాత ఆనంద్ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమాన్ని ఈరలక్కప్ప ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రంగేగౌడ, జేసీఎస్ కన్వీనర్ లోకేష్, వైస్ ఎంపీపీ నాగరాజు, కాకి ఎంపీటీసీ లక్ష్మమ్మ, వైస్ సర్పంచ్ రాజు, నాయకులు ప్రసన్నకుమార్, గోవిందరాజు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.